భక్తిశ్రద్ధలతో ఆషాఢ బోనాలు

మిరుదొడ్డి, జూలై 14 : ఆషాఢ మాసం పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలోని మహంకాళి దేవి అమ్మవారికి రెడ్డి సంఘం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో బోనాలను సామూహికంగా తీశారు. ఈ సందర్భంగా ఊరేగింపు నిర్వహించి బోనాల్లోని నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మిరుదొడ్డి మహంకాళి దేవి అమ్మవారికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

మహంకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు

మిరుదొడ్డి, జూలై 14 : మండల కేంద్రంలోని మహంకాళి ఆలయంలో ఆదివారం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షుడు భగవంతరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ వల్లాల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ కాలేరు శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకులు లింగం, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మజీద్‌పల్లిలో..

వర్గల్, జూలై 14 : మండలంలోని మజీద్‌పల్లిలో ఆదివారం గ్రామస్తులు పోచమ్మతల్లికి భక్తిశ్రద్ధలతో ఆషాఢబోనాలు సమర్పించారు. జాలరులు గంగమ్మతల్లికితొట్టెల, జాలీలలో ఊరేగింపుగా బయల్దేరారు. శివసత్తుల పూనకాలు, డప్పు కళాకారుల దరువులతో ఆషాఢ మాస బోనాలు చూపరులను కనువిందు చేశాయి.

వైభవంగా పోచమ్మ, ఎల్లమ్మకు బోనాలు

హుస్నాబాద్‌లో బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

హుస్నాబాద్, జూలై 14 : హుస్నాబాద్ పట్టణ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ, ఎల్లమ్మ బోనాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బోనాలతో మహిళలు ఊరేగింపుగా ఆలయం వరకు వెళ్లి అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. డప్పుల చప్పుళ్లు, శివసత్తుల పూనకాలు, బైండ్లపూజారులు, ఒగ్గు పూజారుల విన్యాసాలతో బోనాల ఊరేగింపు ఘనంగా జరిగింది. ఈ వేడుకలకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. వీరికి ఎల్లమ్మ ఆలయం అర్చకులు, రెడ్డి కుల సంఘం నాయకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ ఆకుల రజితావెంకట్, వైస్‌చైర్‌పర్సన్ అనితారెడ్డి, రెడ్డి సంఘం నాయకులు, బీజేపీ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా మైసమ్మ ఆలయ ఉత్సవాలు

సిద్దిపేట టౌన్, జూలై 14 : ఆషాఢ మాస మహోత్సవాల్లో భాగంగా సిద్దిపేట ప్రశాంత్ నగర్ మహా మైసమ్మ ఆలయ ఉత్సవాలు ఆదివారం వైభవంగా ముగిసాయి. ఉత్సవాల్లో అమ్మవారిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. బైండ్ల పూజారులు పెద్ద పట్నం వేసి అమ్మవారిని కొలిచారు. మహామైసమ్మ తల్లికి భక్తులు బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అంతకు ముందు శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం జోగిని భవిష్యవాణి వినిపించింది. ఆలయ ఆవరణలో నిర్వహకులు అన్నదానం చేశారు.

ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులు

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు

సిద్దిపేట, జూలై 14 : పట్టణంలోని ప్రతిభ జూనియర్ కళాశాలలో 1999-2000 సంవత్సరం ఎంపీసీ గ్రూప్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం, 23 సంవత్సరాల వసంతోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు అధ్యాపకులను సన్మానించారు. అధ్యాపకులు సూర్యప్రకాశ్, బాలకృష్ణ, రామకృష్ణ, శ్రీనివాసరావు, ఉదయ్, మహేశ్, హషిం, పూర్వ విద్యార్థులు నరసింహచారి, హనుమంత రెడ్డి, జహీరుద్దీన్, జయవర్ధన్, సాయిబాబా, చంద్రకాంత్, గీతా, భవాని, భాగ్య పాల్గొన్నారు.

గజ్వేల్‌లో..

గజ్వేల్, జూలై 14 : మండల పరిధిలోని సింగాటంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-03 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు ఆత్మీయంగా ఆదివారం కలుసుకున్నారు. ఈ సందర్భంగా చదువులు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. 20 ఏండ్ల తర్వాత కలుసుకోవడంతో పాఠశాల దశలోని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు జయరాంరెడ్డి, జశ్వంత్‌రెడ్డి, భూమయ్య, కనకయ్య, విష్ణుమూర్తి, తిరుపతిరెడ్డి, అంజేయులు, భాస్కర్, పూర్వ విద్యార్థులు రవీందర్, శివకుమార్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ : పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కొమురవెల్లిలో..

కొమురవెల్లి, జూలై 14 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారందరూ దాదాపు 25 ఏండ్ల తర్వాత కలుసుకొన్నారు. పరస్పరం ఆప్యాయంగా పలుకరించుకొని ఆలింగనం చేసుకున్నారు. చిన్నప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేశ్, ఐలయ్య, అంజిరెడ్డి, నరహరి, కనకయ్య, కొండల్‌రెడ్డి, వినోద్, నర్సయ్య, తిరుపతిరెడ్డి, పూర్వ విద్యార్థులు ముత్యం విజయ్, కుమార్, నవీన్, కనకయ్య, రవి, శేషు, రాములు, పుష్పలత, మాధవి, కవిత, మంజుల పాల్గొన్నారు.

కొమురవెల్లిలో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



గజ్వేల్‌లో ఉత్సవాల్లో పాల్గొన్న మాజీమంత్రి, హరీశ్‌రావు, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

శ్రీనివాసరావు పదవీ విరమణ ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే హరీశ్ రావు

ఆధ్యాత్మికతకు నిలయం సిద్దిపేట

జగన్నాథ రథయాత్ర ప్రారంభోత్సవం లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే హరీశ్ రావు

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు
- జగన్నాథ రథయాత్ర ప్రారంభం

సిద్దిపేట, జూలై 14 : సిద్దిపేట.. ఆధ్యాత్మికత.. ఆలయాలు.. దైవ కార్యక్రమాలకు ప్రసిద్ధి అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ఆదివారం పట్టణంలోని వేంకటేశ్వర ఆలయం వద్ద హరే రామ్.. హరే కృష్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో జగన్నాథ రథయాత్రను ఎంపీ రఘునందన్ రావుతో కలిసి హరీశ్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడుతూ.. మొట్టమొదటిసారిగా సిద్దిపేటలో జగన్నాథ రథయాత్ర ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. జగన్నాథుడు యావత్ జగతికి నాథుడని అలాంటి జగన్నాథుని రథయాత్ర సిద్దిపేటలో జరుగుతుందంటే ఆ ప్రభువు ఆశీస్సులు మనందరికీ ఉన్నట్లే అన్నారు. భారతదేశం నుంచి మొదటిసారి సిద్దిపేట నుంచే అమర్‌నాథ్ యాత్రకు భోజన వసతులు కల్పించే వాహనం వెళ్తుందన్నారు. రాబోయే రోజుల్లో జగన్నాథ రథయాత్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకుందామన్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావును నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హరే రామ.. హరే కృష్ణ ట్రస్ట్ సభ్యులు మహిళలు, పాల్గొన్నారు.

అందరికీ శుభం జరగాలి

సిద్దిపేట, జూలై 14 : అమ్మవారి దయతో అందరికీ శుభం జరిగి సుఖసంతోషాలతో ఉండాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. ఆదివారం సిద్దిపేట పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో నూతనంగా ప్రతిష్ఠించిన పోచమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారి చల్లని చూపుతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యే హరీశ్ రావును సన్మానించగా, అర్చకులు ఆశీర్వదించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్ రెడ్డి, ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు.

తహసీల్దార్ సేవలు మరువలేని

సిద్దిపేట, జూలై 14 : దాదాపు 20 ఏండ్లకు పైగా సిద్దిపేటకు వివిధ స్థాయిల్లో శ్రీనివాసరావు రెవెన్యూ విభాగంలో అందించిన సేవలు మరువలేనివని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఆదివారం సిద్దిపేట పట్టణంలోని కొండ భూదేవి గార్డెన్ లో తహసీల్దార్ శ్రీనివాసరావు పదవీ విరమణ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ఎవరు ఫోన్ చేసినా, ఎంపీపీ అయినా జడ్పీటీసీ అయినా ఎమ్మెల్యేగా నేను ఫోన్ చేసిన ప్రేమగా మాట్లాడే వ్యక్తి శ్రీనివాసరావు అన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్ పర్సన్ వేలేటి రోజా రాధాకృష్ణ శర్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, రెవెన్యూ ఉద్యోగుల సంఘం నాయకుడు రవీందర్ రెడ్డి, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గ్యాదరి పరమేశ్వర్, రెవెన్యూ ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నాయకులు పాలొన్నారు.

షష్టిపూర్తి ఉత్సవంలో..

సిద్దిపేట, జూలై 14 : పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త అయిత రత్నాకర్ షష్టిపూర్తి మహోత్సవం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హరీశ్‌రావు హాజరై రత్నాకర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పూజల వెంకటేశ్వరరావు, మచ్చ వేణుగోపాల్ రెడ్డి, రామచందర్, శ్రీకాంత్, అరవింద్ రెడ్డి, రామన్న, ఇర్షద్ హుస్సేన్, మీరు మహేశ్ తదితరులు పాల్గొన్నారు

మహంకాళి అమ్మవారి ఉత్సవాల్లో..

గజ్వేల్, జూలై 14 : పట్టణంలో ఆషాఢ బోనాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ బోనాల ఉత్సవాల్లో సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు బోనం ఎత్తుకున్నారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొన్నారు. ఆలయ పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించి హరీశ్‌రావుకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మాజీ ఏఎంసీ చైర్మన్ మదాసు శ్రీనివాస్, ఆలయ నిర్వాహకులు శ్రీధర్‌రావు, మాజీ ఎంపీపీ అమరావతి, మాజీ జడ్పీటీసీ మల్లేశం, వైస్ చైర్మన్ జకీయొద్దీన్, పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, కౌన్సిలర్లు గుంటుక శిరీషారాజు, గంగిశెట్టి చందనారవీందర్, అల్వాల బాలేశ్, బాలమణి, అత్తెల్లి శ్రీనివాస్, మెట్టయ్య, దుర్గాప్రసాద్, కనకయ్య, పట్టణవాసులు పాల్గొన్నారు. అనంతరం మెదక్ ఎంపీ రఘునందన్‌రావు, మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు నర్సారెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి శ్రీకాంత్‌రావు, ఆయా పార్టీల నాయకులు జశ్వంత్‌రెడ్డి, భాస్కర్ తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా..

సిద్దిపేట, జూలై 14 : బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని.. వారి కుటుంబాలకు అండగా ఉంటానని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఆదివారం సిద్దిపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ సభ్యత్వం కలిగి ప్రమాదవశాత్తు మరణించిన కార్యకర్తల కుటుంబాలకు రూ.2 లక్షల ప్రమాద బీమా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ.. సిద్దిపేట నియోజకవర్గంలో ఇప్పటివరకు 54 మందికి రూ.2లక్షల చొప్పున రూ.కోటి 88 లక్షలు మంజూరు అయ్యాయన్నారు.

బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

సిద్దిపేట కమాన్, జూలై 14 : పట్టణంలోని 33వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఆదివారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, కౌన్సిలర్ మోయిజ్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.

బూరుగుపల్లిలో..

సిద్దిపేట అర్బన్, జూలై 14 : మండల పరిధిలోని బూర్గుపల్లిలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం 1,100 ఈత మొక్కలు నాటే కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

బూర్గుపల్లిలో మొక్కలు నాటే కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్‌రావు

జగన్నాథ రథయాత్ర సందర్భంగా రోడ్లు శుభ్రపరుస్తున్న ఎమ్మెల్యే హరీశ్ రావు



పొన్నాల గ్రామానికి చెందిన లావణ్య కు పార్టీ బీమా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే హరీశ్ రావు

కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఇంటిని ముట్టడిస్తాం..

చేర్యాల, జూలై 14 : మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అక్రమించిన భూధాన్, సీలింగ్, వెంచర్ భూములను ప్రభుత్వానికి అప్పగించాలని లేనిపక్షంలో ఆయన ఇంటిని ముట్టడిస్తామని సీపీఎం మండల కార్యదర్శి కొంగరి వెంకట్‌మావో, మాజీ సర్పంచ్ తాడూరి రవీందర్, దాసరి ప్రశాంత్, తేలు ఇస్తారి అన్నారు. ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బండకింది అరుణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. కొమ్మూరి మెప్పు కోసం వాస్తవాలు తెలుసుకోకుండా సీపీఎం పార్టీని, నాయకులు విమర్శించే నైతికత, పార్టీలు మారే నాయకులకు లేదన్నారు. కొమ్మూరి వెంటనే భూములను అప్పగించకపోతే ఇండ్ల ముట్టడితో పాటు పేదలతో జెండాలు పాతించి గుడిసెలు వేయిస్తామన్నారు. సమావేశంలో శ్రీహరి, ముస్త్యాల ప్రభాకర్, బోయిన మల్లేశం, ఆముదాల రం జిత్‌రెడ్డి, ఎర్రబోసు అశోక్, చక్రపాణి పాల్గొన్నారు.

ఎంపీపీ సేవలు అభినందనీయం

చేర్యాల, జూలై 14 : చేర్యాల మండల అభివృద్ధి కోసం ఎంపీపీగా ఐదేండ్ల పాటు సేవలు అందించిన వుల్లంపల్లి కరుణాకర్ అభినందనీయుడని ముదిరాజ్ యువజన సంఘం నాయకులు అన్నారు. మండలంలోని నాగపురి గ్రామంలో తాజా మాజీ ఎంపీపీ వుల్లంపల్లి కరుణాకర్‌ను ముదిరాజ్ యువజన సంఘం నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు చింతల మల్లేశం, చింతల సిద్దిరాజు, కోడెల సందీప్, న్యాయవాది సురేశ్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీని సన్మానిస్తున్న యువజన నాయకులు

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

సిద్దిపేట, జూలై 14 : పరిసరాల శుభ్రత అందరి బాధ్యతని మున్సిపల్ చైర్‌పర్సన్ కడవేర్గు మంజులారాజనర్సు అన్నారు. ఆదివారం ఉదయం 10 గంటల 10 నిమిషాల కార్యక్రమంలో భాగం గా తన నివాసంలోని పరిసరాలను, చెట్ల కుండీల్లో నీటిని తొలగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులను నివారించేందుకు ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో మెప్మా అధికారి జ్యోతి, ఆర్పీ శ్రీలత తదితరులు పాలొన్నారు.

నీటి నిల్వ లేకుండా చూసుకోవాలి

సిద్దిపేట పట్టణంలోని 38వ వార్డులో స్థానిక కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జి కరుణాకర్, ఆర్పీలు మంజుల, మానస, జవాన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చెట్ల కుండీలో నీటిని తొలగిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్

పాలనను గాలికొదిలేసిన సీఎం

మాట్లాడుతున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు

సిద్దిపేట అర్బన్, జూలై 14 : ప్రజా సమస్యలను పట్టించుకోకుండా సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో పాలనను గాలికి వదిలేశారని మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. ఆదివారం సిద్దిపేల అర్బన్ మండల బక్రీ చెప్యాల సమీపంలో బీజేపీ జిల్లా కార్యాలయం వద్ద మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వాన్ని నడపడంలో రేవంత్‌రెడ్డి పూర్తిగా విఫలమయ్యారన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, ఆయా మండలాల అధ్యక్షులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

పరిశుభ్రతపై పట్టింపు ఏదీ?

మద్దూరు మండల పరిషత్ కార్యాలయం చుట్టూ ఏపుగా పెరిగిన గడ్డి, పిచ్చిమొక్కలు

మద్దూరు (ధూళిమిట్ట), జూలై 14 : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆ కార్యాలయం కేంద్రంగానే కింది స్థాయి ఉద్యోగులకు నిత్యం ఆదేశాలు జారీ చేస్తుంటారు. ఆ కార్యాలయం చుట్టూ మాత్రం అపరిశుభ్రంగా ఉన్నా ఆ అధికారులు పట్టించుకోకపోవడంపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మద్దూరు మండల పరిషత్ కార్యాలయంతో పాటు తహసీల్ కార్యాలయం చుట్టూ పిచ్చిమొక్కలు, గడ్డి ఏపుగా పెరిగినా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. గడ్డి, పిచ్చిమొక్కలు ఏపుగా పెరగడంతో పాములు, విషపురుగులు కార్యాలయం పరిసరాల్లో సంచరిస్తుండడంతో ఉద్యోగులు జంకుతున్నారు. కార్యాలయ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంతో దోమలు, ఈగల బెడద అధికమైంది. కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో అధికారులు విఫలమయ్యారని పలువురు విమర్శిస్తున్నారు. అధికారులు ముందుగా తమ కార్యాలయం చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఇతరులకు సూచనలు, సలహాలు ఇవ్వాలంటున్నారు.

కేసీఆర్‌ను కలిసిన మధు

కేసీఆర్‌ను కలిసిన మధు

గజ్వేల్, జూలై 14: బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బెండే మధు జన్మదినం సందర్భంగా ఆదివారం ఎర్రవల్లిలోని వ్యవసాయక్షేత్రంలో కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో నిర్వహించిన మ ధు జన్మదిన వేడుకల్లో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు పాల్గొని మధుకు కేక్ తినిపించారు. కార్యక్రమంలో మాజీ ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మాజీ ఎంపీపీ అమరావతి, మాజీ జడ్పీటీసీ మల్లేశం, పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, నాయకులు రవీందర్‌రావు, రమేష్‌గౌడ్, అహ్మద్, ఉమార్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పీర్ల సందడి

తొగుట, జూలై 14 : మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే పీర్ల (మొహరం) పండుగ సందడి గ్రామాల్లో ప్రారంభమైంది. మండలంలోని పలు గ్రామాల్లోని ముస్లింలు పీర్లను నెలకొల్పారు. తొమ్మిది రోజుల పాటు పీర్ల పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకోనున్నారు. ఈ నెల 16న పీర్లకు మట్కీలు తీస్తారు. 17న పీర్ల పండుగను వైభవంగా జరుపుకోవడానికి సన్నాహాలు చేసుకుంటున్నారు.

22న డీఎస్పీ మొదటి మహాసభలు

మిరుదొడ్డి, జూలై 14 : ధర్మసమాజ్ పార్టీ (డీఎస్పీ) మొదటి మహాసభలను ఈ నెల 22న సిద్దిపేటలో నిర్వహిస్తున్నామని పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ర్యాగట్ల చందు తెలిపారు. ఆదివారం మిరుదొడ్డిలో డీఎస్పీ మహాసభల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. డీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర చైర్మన్‌ను కలిసిన ఉపాధ్యాయుడు



రాష్ట్ర చైర్మన్ పుష్పగుచ్ఛం అందజేస్తున్న కాంతికృష్ణ

చేర్యాల, జూలై 14 : తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ రియాజ్‌ను ప్రభుత్వ ఉపాధ్యాయుడు, కవి గుళ్లపల్లి తిరుమల కాంతికృష్ణ ఆదివారం మర్యా ద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రాష్ట్ర చైర్మన్‌కు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

నేడు పలు వార్డుల్లో వనమహోత్సవం

హుస్నాబాద్ టౌన్, జూలై 14 : పట్టణంలోని పలు వార్డుల్లో సోమవారం వన మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ హరితహారం సూపర్‌వైజర్ శంకర్ తెలిపారు. పట్టణంలోని 1, 3, 18, 19వ వార్డుల్లో వన మహోత్సవంలో భాగంగా ఇంటింటా మొక్కలు పంపిణీ చేస్తామన్నారు. 18వ వార్డుల్లో పరిశుభ్రత, వ్యాధుల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ శాఖల సిబ్బంది హాజరవుతున్నట్లు ఆయన చెప్పారు.

సమాజహితం కోసం లయన్స్ క్లబ్ కృషి

ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ్‌రెడ్డి

సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవ్‌రెడ్డి

నారాయణఖేడ్, జూలై 14 : సమాజహితం కోసం లయన్స్ క్లబ్ కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ్‌రెడ్డి అన్నారు. ఆదివారం నారాయణఖేడ్‌లోని సాయిబాబ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నారాయణఖేడ్, పిట్లం రేగోడ్, అల్లాదుర్గం లయన్స్ క్లబ్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నారాయణఖేడ్‌లో లయన్స్ క్లబ్ స్థాపించినప్పటి నుంచి రక్తదాన శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాలు, ఉచిత కంటి చికిత్స శిబిరాలు, నిరుపేదలకు విద్యా సామగ్రి పంపిణీ, పర్యావరణ పరిరక్షణ తదితర కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. లయన్స్ క్లబ్ సభ్యుడిగా సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షుడిగా వెంకట్‌రావు, కార్యదర్శిగా జైపాల్‌రెడ్డి, కోశాధికారిగా మల్లేశంలు ప్రమాణస్వీకారం చేశారు.